

# గిరిజన సంస్కృతి, సంప్రదాయాల మేరకు సమ్మక్క, సారలమ్మ ఆలయం ఆధునీకరణ

## మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేయడం తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డిసూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై శుక్రవారం సచివాల యం లోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి.100రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు.భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని,ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సూచించారు.ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సిఎం పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విత్తన రంగంలో తెలంగాణ పురోగతి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** విత్తన రంగంలో తెలంగాణ అద్భుతమైన పురోగతి సాధించిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్రికన్ ప్రతినిధులు శుక్రవారం వ్యవసాయ మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను, విత్తనోత్పత్తి రంగంలో సాధించిన అద్భుత విజయాలను వారికి వివరించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విత్తన హబ్‌గా రూపుదిద్దుకుందన్నారు. దేశీయ అవసరాల కోసం సరఫరా అయ్యే మొత్తం విత్తనంలో దాదాపు 60 శాతం తెలంగాణ నుండే వెళ్తోందని వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, పరిశోధన, అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను గూర్చి తెలియజేశారు. అనంతరం ఆఫ్రికన్ ప్రతినిధులు స్పందిస్తూ భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వంతో విత్తన రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.

**నేడు 11,930 టన్నుల యూరియా సరఫరా: తుమ్మల**

గత రెండు రోజులలో 23 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. మరో 4 రోజుల్లో 27,650 టన్నులు రానుందని చెప్పారు.

## 17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఈనెల 17వ తేదీ బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. దీనికి సంబం ధించిన విధివిధానాలు చర్చించేందుకు విశ్వకర్మ సెల్ నేతలు సమావేశం అయ్యారు. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని జాతీయ పండుగగా కేంద్ర ప్రభు త్వం గుర్తించడంతోపాటు ప్రతి జిల్లా కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా దేశవ్యాప్తంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన అనే పేరుతో ఒక పథకాన్ని స్థాపించి చేతివృత్తుల కుటుంబాలకు చేయుటనందించడానికి బృహత్తర కార్యక్రమాలు చేస్తున్నారని, సమస్త విశ్వకర్మలు చేతివృత్తుల కుటుంబాలకు చెందినవారు ఈ కార్యక్రమానికి హాజరై విశ్వకర్మ భగవానుని కృపకు పాత్రులు కాగలరని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## గ్రూప్-1 పరీక్షల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

### జిఓ నంబరు 29ని రద్దు చేయాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** గ్రూప్-1 పరీక్షల అవకతవకలపై తక్షణమే ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, సుప్రీం కోర్టుకు అప్పీల్ అనే ఆలోచన మానుకుని వెంటనే పరీక్షలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అర్హతలేని వారితో పేపర్లు దిద్దించడం జరిగిందని, ఫలితాలను పరి శీలిస్తే తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరిగినట్లు కనిపి స్తున్నదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12,381 మంది ఇంగ్లీషులో పరీక్షకు హాజరైతే 506 మంది ఎంపికయ్యారని, తెలుగులో 8,694 మంది హాజరైతే 56 మం ది ఎంపికైనారని, ఉర్దూలో 10 మంది హాజరైతే ఒక్కరూ మాత్రమే ఎంపిక య్యారని చెప్పారు. తక్షణమే జిఓ నంబరు 29ని రద్దు చేసి చట్ట బద్ధంగా రిజర్వేషన్‌లు అమలు చేయాలని బిసి సంఘాలు, నిరుద్యోగులు ఆనేక మార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం పట్టించుకోలేదని, తెలుగులో పరీక్ష రాసిన వారి పేపర్లను సరిగా దిద్దలేదని, కొంత మంది కోట్ల రూపాయలు లబ్ధి పొందడానికి, అవినీతికి పాల్పడటానికి, ఇలా అవకతవకలకు పాల్పడ్డట్లుగా విమర్శలు వస్తున్నాయని, దీనిపైన కూడా ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ రంగసంస్థల బలోపేతంపై దృష్టి సారించాలి

### ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.టి.జీవన్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి, కొత్త ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపాలని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్య దర్శి జీ.టి.జీవన్ ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఏర్పడి పుష్కర కాలం గడుస్తుందని,ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల క్రమబ ద్ధికీకరణపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న కార్పోరేషన్లలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు,కొత్త నియమాకాలపై సీఎంకు వినతి పత్రం అందించి పరిస్థితిని వివరిస్తామన్నారు. తెలంగా ణలో 93 ప్రభుత్వ రంగ కార్పోరేషన్లు నడుస్తాయని,32 కార్పోరేషన్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారిధిగా పని చేస్తున్నాన్నారు. ప్రభుత్వానికి ఎన్నో లాభాలని అర్జించి పెడుతున్న సంస్థల్లో కొత్త ఉద్యోగ నియామాలపై ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలన్నారు.తెలంగాణఏర్పడి చాల కాలం గడుస్తున్నా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న కార్పోరేషన్ల సమస్య లను చాలవరకు పరిష్కారం కాలేదన్నారు.ఈ సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్పోరేషన్లకు ఛైర్మన్లకు,పరిపాలన అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తూ సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పోరేషన్లలో అవసరమైన ఉద్యోగులు లేకపోవడంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై ఆధారపడాల్సి వస్తుందన్నారు.కొన్ని సంస్థలకు ఎండీలు లేక పోవడంతో ఇంచార్జులతో కొనసాగిస్తూడటంతో కార్పోరేషన్లలో పురోగతి సాధించడం లేదన్నారు.కార్పోరేషన్ల రీ అర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేయడం,ఈ బాధ్యతలను మాజీ సీఎస్ శాంతి కుమారికి అప్పగించడం పై హర్షం వ్యక్తం చేశారు.వారి దృష్టికి కూడ కార్పోరేషన్లలోని సమస్యలను తీసుకెళ్లి వివరిస్తామన్నారు.ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమా పథాకాలను వారికి చేరవేయడంలో కార్పోరేషన్ల ఎంతో కృషీ చేస్తున్నాయన్నారు.ప్రభుత్వానికి ఆదాయన్ని సమకూర్చే సంస్థలతోపాటు, వ్యవసాయ రంగంలో5విభాగాల్లో రైతులకు సేవలు అందించడం చేస్తున్నాయని,వీటితో పాటు పోలీస్‌హౌజింగ్ బోర్డు, బేవరేజెరేస్,మినరల్, టూరిజం,మెడికల్ అండ్‌హెల్త్, పారిశ్రామిక రంగంలో,స్టేట్‌ఫైనాన్స్ కార్పోరేషన్‌లు ప్రభుత్వానికి, రైతులకు, విద్యా సంస్థలకు, ప్రజలకు కార్పోరేషన్లు సేవలు అందిస్తున్నాయన్నారు. కొత్తగా ఉద్యోగాలు, కార్పోరేషన్లలో మౌలిక వసతులు చేపట్టడానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు అదనపు నిధులు

### ఒక్కో ఇంటికి రూ.39 వేలు..

**హైదాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ పేదలకు నివాస హక్కు కల్పించడమే లక్ష్యంగా మొదలు పెట్టారు. కేంద్రం నుంచి అదనపు ఫండ్స్ రాక, ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ మిషన్ అనుసంధానం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందనుంది. ఒక్కో ఇంటికి రూ.1.11 లక్షలు కేంద్రం నుంచి, రూ.3.89 లక్షలు రాష్ట్రం నుంచి వెచ్చించ నున్నారు. యాప్ ద్వారా నేరుగా లబ్ధిదారులు ఫొటోలు అప్‌లోడ్ చేసే సౌకర్యం అవినీతి నియం త్రణలో సహాయపడుతోంది. ప్రస్తుతం తెలంగాణలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఈ విధంగా ఇందిరమ్మ ఇండ్లకు అదనపు నిధులు వస్తున్నాయి.తెలంగాణలో సొంతింటి కలల్ని నిజం చేయడంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోంది. పేదవారికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. తాజాగా కేంద్రం నుంచి అదనపు నిధులు లభించడంతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మరింత పెరగనుంది. ఇప్పటివరకు ఒక్కో ఇంటికి పీఎం ఆవాస్ యోజన కింద రూ.72 వేల ఇస్తుండగా.. ఇప్పుడు కొత్త మార్పులతో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.27 వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.12 వేలు కూడా ఇవ్వనున్నారు. అంటే అదనంగా రూ.39 వేలు రానున్నాయి. ఒక్కో లబ్ధిదారుడికి ఇప్పుడు మొత్తం రూ.1.11 లక్షలు కేంద్రం నుంచి అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. రూ.3.89 లక్షలు భరించాల్సి ఉంటుంది. ఇలా మొత్తం లబ్దిదారుడిని రూ.5 లక్షలు చేరుతాయి.ఒక పేద కుటుంబం ఇంటి నిర్మాణం చేస్తుంటే.. ఇంటి పనులు 90 రోజుల పాటు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా చేసుకోవచ్చు. రోజుకు రూ.300 కూలీగా వస్తుంది. దీంతో ఒకేసారి ఇల్లు కూడా నిర్మాణమవుతుంది.. కుటుంబానికి ఉపాధి కూడా లభిస్తుంది. ఇలా రూ.27 వేలు అందుతాయి.

ఇక మిగిలిన రూ.12 వేలు ఎస్బీఎంలో టయిలెట్స్ నిర్మాణంతో పాటు.. పారిశుధ్య పనులకు కేంద్రం ఇస్తుంది. ఇలా మొత్తం రూరల్‌లో ఒక్కో ఇంటికి అదనంగా రూ.39 వేలు కేంద్రం నుంచి అందుతాయి. ఇప్పటికే 3 లక్షల ఇళ్లు మంజూరు కాగా.. వీటిలో 2 లక్షల మంది జాబ్ కార్డులు కలిగిన వారు ఉన్నారు.. మిగిలిన వారికీ త్వరలో కార్డులు ఇవ్వాలని అధికారులు గ్రామీణాభివృద్ధి శాఖకు లేఖ రాశారు. మొదటి దశలో 16 లక్షల మందికి భూమి ఉన్నా ఇల్లు లేని వారు గుర్తించారు. అయితే.. కేంద్రం ఆన్‌లైన్ సర్వే పూర్తి చేసిన తర్వాతే ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేసింది.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 2 దశల్లో 3.18 లక్షల ఇళ్లు మంజూరు కాగా.. వాటిలో 2 లక్షల ఇండ్ల నిర్మాణం ప్రారంభమైంది. ఇందిరమ్మ యాప్ ద్వారా లబ్ధిదారులు స్వయంగా ఇంటి ఫోటోలు అప్‌లోడ్ చేసే సదుపాయం కల్పించడం అవినీతి నియంత్రణలో కీలకంగా మారింది.నిధులు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాలకు జమ అవుతున్నాయి.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలనే యోచన కెటిఆర్‌ది

### ఎక్సైజ్ పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని ఆలోచన బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌దని ఎక్సైజ్ పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 88 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను మీరే తీసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం నేడో, రేపో కూలిపోతుందని కెటిఆర్ అన్నారని అది ఎట్లలో ఆయన వివరించాలని అన్నారు. కెటిఆర్ ఎమ్మెల్యేలను సిగ్గుందా అని కెటిఆర్ అనడం దారుణమన్నారు. తెలంగాణ కోసం వందలాది మంది యువకులు ప్రాణత్యాగం చేసినా,అమరుల ఆశయాలకు అనుగణంగా ఒక్కపని కూడా మీరు చేయలేదని వారి ఆత్మకు తూట్లుపొడిచే పనులు ఎన్నో చేశారని ఆరోపించారు. చెప్పులు మోసే సంతోష్ రావుకు ఎంపి పదవి ఇచ్చినప్పుడు మీరు ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు.వేల కోట్లు అక్రమార్జన చేశారని కవితే చెప్పింది కదా.. ఆమె ఏం లేకుండా మాట్లాడిందా? అని మంత్రి ప్రశ్నించారు. కవిత, కెటిఆర్ ఇద్దరూ ఒకటే అని మంత్రి జూపల్లి అన్నారు. కెసిఆర్ కుటుంబమంతా ఒక్క తాను ముక్కలే అని స్పష్టం చేశారు. వాస్తవాలకు, బూతులకు కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. వాస్తవాలు మాట్లాడితే బూతులు మాట్లాడారని ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఏదైనా స్పీకర్, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే చర్యలు తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినందుకు కెటిఆర్ సిగ్గుపడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఫిరాయింపులపై నీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా? వాస్తవాలకు, బూతులకు తేడా తెలియని వ్యక్తి నువ్వు అని కెటిఆర్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రతి విషయానికి ఒక సమయం, సందర్భం అనేది ఉంటుంది అని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియజేశారు.




**నా మాటలను వక్రీకరించారు: జూపల్లి కృష్ణారావు**

ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని జూపల్లి కృష్ణారావు అన్నారు. పోటీ చేసిన సందర్భంలో ఎవరు గెలుస్తరో తెలియదు. గెలిచిన పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో తెలియదు. అధికారం లోకి వచ్చిన హామీలను నెరవేరుస్తామో లేదో తెలియదు. కాబట్టి నేను ఎటు వంటి హామీలు ఇవ్వను. కానీ నిజాయితీగా కష్టపడి పని చేస్తానని మాత్రమే ప్రజలకు హామీనిస్తానని, అందుకే నేను ఏడు సార్లు పోటీ చేస్తే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానన్నారు.

### సద్గురు జగ్గీవాసుదేవ్ పేరిట ఎఐ విడియో..

# మహిళకు రూ.3.75 టోకరా

### బెంగళూరులో సైబర్ నేరగాళ్ల బడా మోసం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గి వాసుదేవ్ పేరుతో ఏఐ వీడియో రూపొందించిన సైబర్ నేరగాళ్లు దీని ఆధారంగా బెంగళూరులో ఓ మహిళకు 3,75 కోట్ల రూపాయల టోకరా వేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలావున్నాయి. బెంగళూరులోని సివి రామన్ నగర్‌కు చెందిన వర్షా గుప్తా ఈ యేడాది ఫిబ్రవరి 25వ తేదీన యూట్యూబ్ చూస్తుండగా సద్గురు జగ్గీవాసుదేవ్‌కు సంబంధించిన ఒక వీడియో వచ్చింది. ఇందులో 250 డాలర్ల పెట్టుబడితో ఒక ట్రేడింగ్ ప్లాట్‌ఫాంలో చేరితే ఎక్కువ లాభాలు పొందవచ్చని సద్గురు జగ్గీ వాసుదేవ్ చెబుతున్నట్లుగా వుంది. అయితే ఇది ఏఐ వీడియో. యూట్యూబ్ చూసిన మహిళకు డీఫ్‌ఫేక్ టెక్నాలజి గురించి అవగా హన లేక పోవడంతో ఈ వీడియో అసలైనదా? కాదా? అని నిర్ధారించుకోలేక నిజమైనదిగానే భావించి వీడియో కింద వున్న లింక్‌ను క్లిక్ చేయడంతో సైబర్ నేరగాళ్ల మోసం మొదలయ్యింది. దీని తరువాత వలీద్ అనే వ్యక్తి బాధిత మహిళతో మాట్లాడి తనను తాను మిరాక్స్ యాప్ ప్రతి నిధిగా పరిచయం చేసుకున్నాడు. విదేశీ ఫోన్ నంబర్లు, ఈ మెయిల్స్ ఉపయోగించి ఆమెతో మాట్లాడి మిరాక్స్ యాప్‌ను డౌన్ చేయించాడు. వలీ ద్ తరువాత మైఖేల్ అనే మరో వ్యక్తి కూడా బాధిత మహిళతో మాట్లాడి మిరాక్స్ యాప్‌ను నమ్మవచ్చని తెలిపాడు.

వీరి మాటలను నమ్మిన బాధిత మహిళ పలు దఫాలుగా తన ఖాతా నుంచి సదరు మోసగాళ్లు చెప్పిన బ్యాంకు ఖాతాలకు 3.75 కోట్ల రూపాయలను బదలీ చేసింది. బాధిత మహిళ మిరాక్స్ యాప్ గురించి ఆరా తీయగా ఇదంతా ఫేక్ అని తేలింది. దీంతో ఆ మహిళ దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. బెంగళూరు సైబర్ క్రైం పోలీసులు దీనిపై విచారణ చేబట్టారు.

# రైల్లో నుంచి దూకిన నటి కరిష్మాశర్మకు తీవ్రగాయాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** వేగంగా పరుగెత్తుతున్న లోకల్ రైలు నుంచి దూకడంతో ప్రముఖ నటి కరిష్మాశర్మకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదానికి సంబంధించి ఆమె శుక్రవారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. నటి కరిష్మాశర్మ.. షూటింగ్ కోసం చీరెలో బయలుదేరాను, ముంబయి లోకల్‌రైలు ఎక్కగానే అది వేగంగా కదిలిందని, అప్పటికీ తన స్నేహి తులు రైలు ఎక్కకపోవడంతో ఆందోళన చెంది వెంటనే రైలు నుంచి కిందకు దూకినట్లు పేర్కొన్నారు. అయితే ఈ క్రమంలో తలతోపాటు వెన్నెముక భాగంలో గాయాలయ్యాయి.

వెంటనే స్థానికులు చూసి స్థానిక ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. ఎలాంటి ప్రమాదంలేదని స్వల్పగాయాలు ఉన్నట్టు వైద్యులు తెలిపారు. తలకు ఎంఆర్ఐ స్కాన్ చేశారన్నారు. కరిష్మా శర్మ త్వర గా కోలుకోవాలని అభిమానులు ప్రార్థిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కరిష్మాను చూసి తాను షాక్ అయ్యానని ఆమె స్నేహితురాలు తెలిపారు. ఆమె రైలు నుంచి కిందపడిన వెంటనే తమను గుర్తుపట్టలేదన్నారు. ప్యార్ కా పంచనామా-2 సినిమాతోపాటు కామెడీ సర్కస్, ది కపిల్‌శర్మ వంటి రియాలిటీషోల్లో నటించి అలరించారు.

# రైల్వే స్టేషన్లలో నిఘాను మరింత కఠినం చేయాలి

### రైల్వే సెక్యూరిటీ కమిటీ సమావేశంలో డిజిపి జితేందర్



రైల్వే సెక్యూరిటీ కమిటీ రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి జితేందర్. చిత్రంలో పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, రైల్వేస్ ఐజి రమేష్‌నాయుడుసహా ఇతర అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో రైల్వే సెక్యూరిటీ కమిటీ రాష్ట్ర స్థాయి సమావేశం శుక్రవారం డిజిపి కార్యాలయంలో జరిగింది. డిజిపి జితేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక అంశాలపై రైల్వే అధికారులకు ఆయన సూచనలు చేశారు. రైల్వే స్టేషన్‌లలో సిసి కెమెరాలను మరింత పెంచడంతో పాటు వీటి సేవలను వాడుకోవాలని, స్టేషన్లలో భద్రతను మరింతగా పెంచాలని, అసాంఘిక శక్తుల ఆగడాలకు తావులేకుండా చూడాలని కోరారు. దొంగతనాలతోపాటు అన్ని రకాల నేరాల నివా రణకు రైల్వే పోలీసులకు సిసి కెమెరాలు దోహదం చేస్తాయని ఆ యన చెప్పారు. ఈ విషయంలో రైల్వే పోలీసులు, ఆర్‌పిఎఫ్ పోలీసులు మరింత సమన్వయంతో ముందుకు వెళ్లాలని డిజిపి సూచించారు. రైల్వేల లో జరుగుతున్న డ్రగ్స్ సరఫరాతో పాటు మనుషుల అక్రమ రవాణా, మహిళలపై జరుగుతున్న నేరాలను ఉక్కుపాదంతో అణచి వేయాలని డిజిపి కోరారు. రైల్వేలలో ప్రైవేటు వ్యక్తులను నియమించే ముందు వారు ఎలాంటి వారో ముందుగానే తెలుసుకోవాలని ఆయన తెలిపారు. మనుషుల అక్రమ రవాణాపై తలపెట్టిన ఆపరేషన్ ఆహత్‌ను మరింత పక్కాగా కొనసాగించాలని డిజిపి కోరారు. నేరగాళ్లకు సంబంధించిన ఛార్జిషీట్లను వేగంగా పూర్తి చేయా లని, రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే వారిపై గ్యాంగ్స్ ఫైల్స్ నేరాల కింద కేసులు నమోదు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో పోలీసు పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, రైల్వేస్ ఐజి రమేషనాయుడు, రైల్వేస్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమా సిం గ్ ఠాకూర్, ఐఎస్‌డబ్ల్యు ఓఎస్‌డి కమలా సన్ రెడ్డి, రైల్వేస్ ఎస్‌పి చందనా దీప్తి, ఆర్‌పిఎఫ్ ఎస్ పి నవీన్, ఐబి అసిస్టెంట్ డైరెక్టర్ రాధిక తది తరులు పాల్గొన్నారు.



శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

## హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

### మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి డా. బూర నర్సయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తనను నియమించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో గ్రూప్-1 అభ్యర్థులు, నిరుద్యోగుల సమ స్యలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. 22 నెలల కాంగ్రెస్ పాలన గడిచిందని, ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. ఉద్యోగం సాధించాలనే తెలంగాణ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. వెంటనే గ్రూప్ 1 పరీక్షలను మరోసారి నిర్వహించాలని, గ్రూప్1 పరీక్షను పారదర్శకంగా రీఎగ్జామ్ చేయాలన్నారు. హామీలన్నీ నెరవేర్చకుండానే కామారెడ్డిలో విజయోత్సవాలు నిర్వహించాలనుకుంటే అవి నకిలీ ఉత్సవాలే అవుతాయన్నారు. కాంగ్రెస్ చేసే ఉత్సవాలు బిసి విద్రోహ దినోత్సవంగా బిజెపి పరిగణిస్తుందన్నారు. పార్టీ వదిలిన ఇతర ఎమ్మెల్యేల వైఖరిని కూడా తెలంగాణ ప్రజలు గమనించి నవ్వుకుంటున్నారని, తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడేది పిఆర్‌టియునే

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియు టిఎస్ సంఘం ముందుంటుందని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. పిఆర్‌టియూ టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో ఆ పోస్టు ఖాళీ కావడంతో.. శుక్రవారం హైదరాబాద్‌లోని నారాయణగూడలో ఉన్న సంఘం రాష్ట్ర కార్యాలయంలో 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల అత్యవసర సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పుల్గం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుంకరి భిక్షం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల చేత శుక్రవారమే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ నిర్మాణం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ఇచ్చే ప్రాతినిధ్యంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీలకంగా వ్యవహరిస్తారని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బి. మోహన్ రెడ్డి, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, సంఘం తరపున వెలువడుతున్న పత్రిక ప్రధాన సంపాదకులు జగన్మోహన్ గుప్త పాల్గొన్నారు.

## రేపు పిసిసి క్రమశిక్షణ కమిటీ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం 10 గంటలకు పిసిసి క్రమశిక్షణ కమిటీ సమావేశం గాంధీభవన్‌లో నిర్వహించనున్నారు. క్రమశిక్షణ కమిటి చైర్మన్ మల్లు రవి అధ్యక్షతన జరగనుంది. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల మీద సమావేశంలో చర్చిస్తారు. రీజినల్ రింగ్‌రోడ్ విషయంలో సంస్థాన్ నారాయణపూర్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బహిరంగా వ్యక్తం చేసిన అసంతృప్తిపై చర్చచేసి పరిశీలించే అవకాశం ఉంది. ఇటీవల తరుచుగా పార్టీలో హద్దు మీరుతున్న నేతల అంశాలపై కూడా గతంలో అందిన ఫిర్యాదులపై కూడా దృష్టి సారించే అవకాశం ఉంది.

## ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల ధర్నాకు మద్దతిస్తున్నాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్స్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరగనున్న ధర్నాకు మద్దతు ఇస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు తెలిపారు. శుక్రవారం తెలంగాణ ఇంట ర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్స్ రాంచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భం గా వారు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు, సవాళ్ల గురించి వివరించారు. ఈ రంగంపై 1,50,000కి పైగా కుటుంబాలు జీవనోపాధి కోసం ఆధారపడి ఉన్నాయని, కేబుల్ ఆపరేటర్స్ సమస్యలను పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరగా వారికి ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్స్ రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో చాలా నష్టాల్లో ఉన్నారని, హైదరాబాద్‌లోని రామంతాపూర్ శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు జరిగిన దుర్ఘటన తర్వాత కేబుల్ ఆపరేటర్స్‌ను ఇబ్బందిపెట్టేలా, ఉపాధి కోల్పోయేలా పరిస్థితి సృష్టించారన్నారు. లక్షా 50 వేల మంది కేబుల్ ఆపరేటర్స్, సిబ్బంది ఉన్న ఈ చిన్నపాటి ఇండస్ట్రీపై అనేక కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. పలు ప్రాంతాల్లో కేబుల్ వైర్లు కట్ చేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. దీంతో లక్షలాది మంది కేబుల్ ఆపరేటర్స్ నష్టపోయే ప్రమాదం ఉందని, వారు ఉపాధి కోల్పోతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా సేవలు వినియోగదారులకు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూపించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. కర్ణాటకలో రాష్ట్ర ప్రభుత్వం ఆప్టిక్ ఫైబర్ కనెక్షన్లను కేబుల్ ఆపరేటర్స్‌కు అందిస్తూ, వారి వద్ద రెంట్ తీసుకుంటూ, వారు సేవలు అందించడానికి సహాయం చేస్తుందన్నారు. తెలంగాణలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆప్టిక్ ఫైబర్ సౌకర్యాలను కేబుల్ ఆపరేటర్స్‌కు అందిస్తే, వారికి మేలు జరగవచ్చునన్నారు.

## దేశంలో మోడీ పాలనలో ప్రతి రంగం వేగంగా అభివృద్ధి

### ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలోని రైతులు, వ్యాపారులు, మౌలిక సదుపాయాతోపాటు ప్రతి రంగంలోనూ వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించబోయే సేవాపక్షం అభియాన్ దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణలో సైతం సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించుకుంటున్నామని, 15 రోజులపాటు నిర్వహించే సేవా పక్వాడ్ కార్యక్రమం సమాజం పట్ల మన బాధ్యతను సేవ ఆవశ్యకతను తెలియ జేయడంతోపాటు సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. సేవా పక్షం అభియాన్ సందర్భంగా ఈ 15 రోజుల పాటు ప్రజలకు అభివృద్ధి, సామాజిక సేవ, ఆత్మనిర్భరత, ఎన్విరాన్మెంట్ కేర్, యువత భాగస్వామ్యమయ్యేలా వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయాలి. ముఖ్యంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## సబర్మతి ఆశ్రమం సందర్శించిన మల్లు రవి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ 1918 నుంచి 12 యేళ్ల నివాసం ఉన్న సబర్మతి ఆశ్రమాన్ని శుక్రవారం ఎంపి మల్లు రవి సందర్శించారు. గాంధీ తన కార్యాలయంగా, పడక గదిగా ఉపయోగించిన ప్రదేశంలో ఉంచిన ఆయన కళ్లద్దాలు, చెప్పులు, ఇతర వస్తువులను మల్లు రవి స్పృశించారు. 1930 వరకు అక్కడే ఉండి దేశ స్వాతంత్ర్య సముపార్జనకు కార్యచరణ రూపొందిచారని రవి గుర్తు చేసుకున్నారు.

## గిరిజన సంక్షేమ పెండింగ్ బిల్లులకు రూ.11 కోట్లు విడుదల

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖలో వివిధ చెల్లింపుల కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలు రూ.11 కోట్లు విడుదల చేశామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఈ యేడాది జూలై, ఆగస్టు నెలలకుగాను టీజీడబ్ల్యుఆర్ఈఐ సొసైటీకి చెందిన కాంట్రాక్టు, ఔట్‌సోర్స్, పార్ట్‌టైమ్ సిబ్బందికి, సబ్జెక్ట్ అసోసియేట్స్, హెడ్‌ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి, అలాగే స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు సంబంధించి రెమ్యునరేషన్, సర్వీస్‌ఛార్జీలు కింద రూ.11.53 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల, విద్యార్థుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకొని వెళ్లగానే ఆయన నిధులు మంజూరుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి ఆగస్టు కాలానికి సబ్జెక్ట్ అసోసియేట్స్, సీనియర్ ఫ్యాకల్టీ, గేమ్స్ కోచ్‌ల జీతాల కోసం రూ.2.38 కోట్లు విడుదల చేశామని తెలిపారు. జూలై, ఆగస్టు 2025 నెలలకు గాను ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి రూ.0.22 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. జూలై 2025 వరకు స్వీపింగ్, శానిటేషన్, కేటరింగ్ సేవలకు రూ.1.04 కోట్లు సర్వీస్ ఛార్జీలుగా విడుదల చేశామని వివరించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రూ.9 కోట్లను విడుదల చేశామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 నియోజకవర్గాలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభమయ్యాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చెప్పారు. గత ప్రభుత్వానికి ప్రగతి భవన్ కట్టుకోవడానికి నిధులు ఉన్నాయి గానీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించలేదని అన్నారు. తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభించటం కాకుండా గ్రీన్ ఛాలెంజ్ ద్వారా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. పాఠశాలలు, విద్యార్థుల పట్ల ప్రతిపక్షాలు రాజకీయం చేయకూడదని, సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో ఎప్పుడు భోజనం చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ శాఖలకు కేంద్రం నుంచి మరిన్ని నిధులు కేటాయించాలని, స్కాలర్‌షిప్‌ల్లో కేంద్రం వాటా పెంచాలని కేంద్రాన్ని కోరామని మంత్రి పేర్కొన్నారు.

## నేడు గ్రూప్-2 మెరిట్ అభ్యర్థులకు మూడో విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** గ్రూప్-2లో ఎంపికైన మెరిట్ జాబితాలోని అభ్యర్థులకు మూడో విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను శనివారం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్‌టికెట్ల వివరాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు కమిషన్ కార్యదర్శి ప్రియాంక అల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నెం.28/2022ను డిసెంబరు 29, 2022న జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు 3వ స్పెల్ కింద కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచబడిన హాల్‌టికెట్ల అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ శనివారం ఉదయం 10:30 గంటల నుంచి సురవరం ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్టు ప్రకటనలో తెలిపారు.

## హైదరాబాద్‌లో ఘరానా మ్యాట్రిమోనియల్ మోసం

### పాకిస్థాన్ మహిళా ఇన్‌ఫ్లూయన్సర్ ఫోటోతో

### నగరవాసికి రూ.25 లక్షల టోకరా

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మ్యాట్రిమోనియల్ మోసాల గురించి అందరికి తెలిసిందే. ఈ తరహా మోసాలు ఎక్కువగా నైజీరియన్లే చేస్తుండడం విదితమే. దీనికి భిన్నంగా కర్నాటకు చెందిన ఇద్దరు మహిళలు హైదరాబాద్‌కు చెందిన మరో మోసగాడు కలిసి ఏకంగా పాకిస్తాన్ మహిళా ఇన్‌ఫ్లూయన్సర్ ఫోటోను వాడి నగరానికి చెందిన ఓ వ్యక్తికి 25 లక్షల రూపాయల టోకరా వేశారు. ఈ కేసులో ఇద్దరు నేరగాళ్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. గత మార్చి నెలలో నగరానికి చెందిన ఓ వ్యక్తి వివాహం కోసం మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లను పరిశీలిస్తుండగా కుబ్‌సూరత్ రిష్తే అనే వెబ్‌సైట్ తారసపడింది. ఈ సంస్థకు చెందిన అనీష మహమద్ యాసిన్ హండేకర్ (33), జోహార్ ఫాతిమా (24) (వీరిద్దరు కర్నాటక వాసులు) నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ అమీర్ (31)తో కలిసి బాధిత వ్యక్తిని నమ్మించి ఒక మహిళతో వివాహం కుదురుస్తున్నట్లు నమ్మించి 25 లక్షల రూపాయలను వసూలు చేశారు. ఈ క్రమంలో మ్యాట్రిమోనియల్ నిర్వాహకులు పాకిస్తాన్ మహిళా ఇన్‌ఫ్లూయన్సర్ ఫోటోను వాడి బాధిత వ్యక్తిని మోసం చేశారు. 25 లక్షల రూపాయలు ఇచ్చిన తరువాత నిర్వాహకుల నుంచి స్పందన రాకపోవడంతో బాధిత వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లోనే కేసు నమోదు చేయగా ఈ కేసులో అనీష మహమద్ యాసిన్ హండేకర్, మహమ్మద్ అబ్దుల్ అమీర్‌లను అరెస్టు చేయగా జోహార్ ఫాతిమా పరారీలో వుంది. నిందితుల వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లతో పాటు ఒక తాబ్‌ను, మరో లాప్‌టాప్‌ను, బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్ పుస్తరాలు, డెబిట్ కార్డులను జప్తు చేశారు. ఈ తరహా మోసాల పట్ల అందరు అప్రమత్తంగా వుండాలని సైబర్ క్రైం డిసిపి కోరారు.

## ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచాలి

### రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉద్యానవన పంటల విస్తీర్ణం పెంచాలని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి సూచించారు. ఇదే సమయంలో సాంప్రదాయ పంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బత్తాయి సాగులో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక స్థానం ఉందన్నారు. గతంలో ఆ జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో బత్తాయి సాగైతే ఇప్పుడు 43 వేల ఎకరాలకు పడిపోయిందని గుర్తుచేశారు. మార్కెటింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో బత్తాయి రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని చెప్పారు. ఉద్యానవన శాఖ, ఉద్యానవ శాస్త్రవేత్తలు కూడా సంబంధిత పంటల సాగు విస్తీర్ణం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. అలాగే సాంప్రదాయ పంటలు పండించే రైతులకు ప్రోత్సహం అందించాలన్నారు.

## మహిళ ఉద్యోగినిని లైంగికంగా వేధించిన ఎమ్మార్వో

### కేసు నమోదు రిమాండ్ తరలింపు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఓ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన ఎమ్మార్వో రవీందర్ నాయక్ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు టౌన్ ఎస్హెచ్ఓ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. టౌన్ ఎస్హెచ్ఓ వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండల తాసిల్దారుగా పనిచేస్తున్న రవీంద్ర నాయక్ ను జగిత్యాలలో ఇందిరమ్మ ఇల్లు విచారణ అధికారిగా నియమించారు. కాగా జగిత్యాలలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి ఇద్దరు కలిసి ఇందిరమ్మ ఇళ్ల విచారణకై వెళ్లి వస్తుండగా తన కారులో ఆ మహిళా ఉద్యోగినినీ రవీందర్ నాయక్ లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా వాట్సాప్ లో అసభ్యకరంగా పోస్టులు పెట్టి వేధించినట్లు పేర్కొన్నారు దీంతో మహిళ ఉద్యోగినీ తాసిల్దార్ రవీందర్ నాయక్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని తాసిల్దార్ రవీందర్ నాయక్ నుఅరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## మెడికల్ కౌన్సెలింగ్‌కు 16,620 మందితో మెరిట్ లిస్టు విడుదల

### రేపటిలోగా అభ్యంతరాలను స్వీకరించనున్న కాళోజీ హెల్త్ వర్సిటీ

### అభ్యంతరాల పరిశీలన తర్వాత 15న మెరిట్ లిస్టు

### 16 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభించే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరంలో ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో చేరే విద్యార్థుల మెరిట్ లిస్టును కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించింది. 16,620 మందితో కూడిన మెరిట్ లిస్టును ప్రకటించింది. నీట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న వివరాల మేరకు మెరిట్ లిస్టును ప్రకటించినట్టు హెల్త్ యూనివర్సిటీ తెలిపింది. ప్రకటించిన మెరిట్ లిస్టుపై ఉన్న అభ్యంతరాలను ఈ నెల 14 సాయంత్రం 5 గంటల వరకు తెలపాలని సూచించింది.

14 సాయంత్రం వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఈ నెల 15న ఫైనల్ మెరిట్ లిస్టును యూనివర్సిటీ ప్రకటించనుంది. అనంతరం ఈ నెల 16 నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ఎంబిబిఎస్, బిడిఎస్ ప్రవేశాల కోసం ఈ నెల 16 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది.

మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్లు పెట్టుకునేందుకు 17 నుంచి 19 వరకు అవకాశం ఉంటుంది. 20 నుంచి 24 వరకు విద్యార్థులు కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. రెండో విడతలో భాగంగా వెబ్‌ఆప్షన్లు 26 నుంచి 28 వరకు అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 29న రెండో విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. అనంతరం మాప్‌అప్ రౌండ్ కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. నెలాఖరులోగా కౌన్సెలింగ్‌ను పూర్తి చేయడానికి యూనివర్సిటీ కసరత్తు చేస్తోంది.

# యాకుత్‌పురా ఘటనకు హైడ్రాదే బాధ్యత

### డిఆర్ఎఫ్ సిబ్బందికి డిమోషన్.. టీమ్ సభ్యుల తొలగింపు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** పాత బస్తీలోని యాకుత్‌పురా డివిజన్ మోలాకా చిల్లాలోని మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. దీనిపై హైడ్రా క్షుణ్ణంగా విచారించింది. బుధవారం సిల్ట్‌ను తొలగించడానికి తెరచిన మ్యాన్ హోల్ మూయకపోవడంతో గురువారం ఉదయం పాత శాలకు వెళ్తున్న చిన్నారి అందులో పడిపోయిన విషయం విదితమే. ఈ ఘటనలో డీఆర్ఎఫ్ సూపర్‌వైజర్లు ఇద్దరు, మెట్ (మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్స్) సిబ్బంది ఇద్దరి నిర్లక్ష్యం వల్లే జరిగిందని నిర్ధారించుకుంది. డీఆర్ఎఫ్ సూపర్‌వైజర్లు ఇద్దరికీ డిమోషన్ యిచ్చింది. మెట్ సిబ్బందికి చెందిన ఇద్దరినీ తొలగించమని మెట్ టీమ్ కాంట్రాక్టర్‌ను ఆదేశించింది.

**భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా..**

పాతబస్తీలోని మ్యాన్‌హోల్ తెరచిన తర్వాత మూయకుండా వదిలేయడం పట్ల హైడ్రా బాధ్యత వహిస్తున్నట్టు కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రకటించారు. ఈ ఘటను తీవ్రంగా పరిగణిం చారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా శుక్రవారం అధికారులందరినీ సమావేశపరిచి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇదే సమయంలో అధికారులందరినీ అప్రమత్తం చేశారు.

నగరంలో అన్ని క్యాచ్‌పిట్లపైనా మ్యాన్ హోల్ మూతలుండేలా చూడాలన్నారు. ఒక వేళ ఎక్కడైనా లేకుంటే.. సంబంధిత శాఖలైన జీ హెచ్ఎంసీ, జలమండలి అధికారులతో సంప్రదించి వాటిపై మూతలు వేసేలా చర్య లు తీసుకోమని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చ రించారు. ఒకవేళ ఎక్కడైనా పొరపాటున మ్యాన్ హోల్ మూత తెరచి ఉంటే.. ఆ సమాచా రాన్ని 9000113667 నంబరుకు ఫోను ద్వారా తెలి యజేయాలని నగర ప్రజలను కోరారు.

## 12 యేళ్ల తర్వాత జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునర్నిర్మాణం

### సిఎస్‌సహా 25 నుండి 30 మంది సభ్యులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సుదీర్ఘంగా 12 సంవత్సరాల విరామం తర్వాత తెలంగాణ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను పునర్నిర్మిస్తూ రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం జారీ చేయబడిన నోటిఫికేషన్ ప్రకారం, 2025 సంవత్సరానికి కౌన్సిల్‌ను పునర్నిర్మించారు. ఈ కౌన్సిల్‌లో 25 నుండి 30 మంది సభ్యులు ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ మండలికి అధ్యక్షత వహిస్తారు. పన్నెండు మంది సీనియర్ ఐఎఎస్ అధికారులు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఉద్యోగుల వైపు నుండి, తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌తో సహా, 9 గుర్తింపు పొందిన సేవా సంఘాలు శాశ్వత సభ్యులుగా వ్యవహరిస్తాయి. మరో 6 సంఘాలు రొటేషన్ ప్రాతిపదికన చేరతాయి. కొత్త కౌన్సిల్ పదవీకాలం 31 డిసెంబర్ 2025 వరకు ఉంటుంది. ఇది పరిపాలన మరియు ఉద్యోగుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందని, ఫిర్యాదులను పరిష్కరించగలదని, అలాగే ప్రజా సేవా బట్వాడాను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ చర్య రాష్ట్రంలోని మూడు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. అంతేకాకుండా జీత, భత్యాలు, పదోన్నతులు, పని గంటలు, క్రమశిక్షణ, పదవీకాలం మరియు పదవీ విరమణ ప్రయోజనాలు వంటి కీలకమైన సేవా అంశాలపై ద్వైపాక్షిక చర్చలకు వీలు కల్పిస్తుంది.

# బిజెపి ఫాసిస్టు ధోరణి నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి

### సీతారామ్ ఏచూరి సంస్మరణ సభలో బివి రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 12, ప్రభాత వార్త:** బిజెపి ఫాసిస్టు, మతోన్మాద ధోరణి నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి బివి రాఘవులు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీతారాం ఏచూరి, కేరళ మాజీ సీఎం అచ్యుతా నందన్, సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సుర వరం సుధాకర్‌రెడ్డి మరణానికి సంతాప సూచ కంగా సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటిం చింది. అనంతరం ఓ సోషలిస్టు ఆచరణ పథం పుస్తకాన్ని ఆవిష్కరించారు. బి.వి. రాఘవులు మాట్లాడుతూ భారత రాజకీయాల్లో పెను మార్పులు, పెడ ధోరణలు వస్తున్న తరుణంలో అభ్యుదయ, లౌకిక, ప్రజాస్వామ్య శక్తుల పాత్రను ముందుకు తీసుకెళ్లడంలో ఏచూరి లేనిలోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఏచూరి మార్క్సిస్టు భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లారనీ, ఆయన స్ఫూర్తితో యువతరం ముందుకు కదలాలి అని పిలుపునిచ్చారు. ఏచూరి మరణాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నామని చెప్పారు. దేశంలో ప్రతి పక్ష పార్టీల నేతలను పోటీచేయకుండా, ఉన్న వారిని పదవీచ్యుతులను చేసే ప్రయత్నాన్ని బిజెపి చేస్తోందని విమర్శించారు. బిజెపి ప్రమాదాన్ని దేశ ప్రజలకు వివరించి చెప్ప డంతోపాటు మరింత చైతన్యం కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పా రు. ఎన్ని భిన్నత్వాలు ఉన్నా ప్రతిపక్షాలన్ని బిజెపికి వ్యతిరేకంగా ఒకతాటిపైకి వచ్చాయంటే వామపక్షాలు, అందులోనూ సీతారాం ఏచూరి వల్లే సాధ్యమైందన్నారు.

సంఘ పరివార్ ఏకత్వం తప్ప భిన్నత్వం ఉండకూడదని చెబుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మతాన్ని అడ్డం పెట్టుకుని రాజ్యాంగం లోనూ, అన్ని ప్రభుత్వ వ్యవస్థలను మార్చు కుంటూ పోతున్న తీరును ఎండగట్టారు. సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా మాట్లా డుతూ విద్యార్థి ఉద్యమం నుంచి ఏచూరితో ఉన్న అను బంధాన్ని పంచుకున్నారు. పార్లమెంట్లో ఒకేసారి రాజ్యసభ సభ్యులుగా కొనసాగామనీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను అందరికీ అర్థమ య్యేలా పార్లమెంట్ సాక్షిగా ఎండగట్టేవారని గుర్తు చేశారు. కమ్యూనికేషన్, టూరిజం, కల్చరల్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఆయన అందించిన సేవలను గుర్తుచేశారు. 120కి పైగా దేశాలు పాల్గొన్న ఏథెన్స్ ఇంటర్నేషన్ కమ్యూ నిస్టుల సభలో ఏచూరి డ్రాఫ్టింగ్ కమిటీ మెంబర్‌గా ఉన్నారనీ, తాను ప్రతినిధిగా హాజరయ్యానని చెప్పారు. ఏచూరికి సాహిత్యంపై మంచి పట్టు ఉండేదన్నారు. ఆర్ట్, సాహిత్యం, సంగీతం, రాజకీయం ఇలా అన్ని అంశాలపై పట్టున్న నాలెడ్జ్, విజన్ పర్సన్ ఏచూరి అని కొనియాడారు.



శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో సిపిఎం పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బి.వి.రాఘవులు, తమ్మినేని వీరభద్రం, అజీజ్‌పాషా తదితరులు

# కారులో వెంబడించి కారం చల్లి, రాయితో దాడి!



శంకర్‌పల్లి శివారు కొత్తపల్లి వద్ద బోల్తా పడిన కారు

### రూ. 40 లక్షల దోపిడీ

### నిందితుల కారు కొత్తపల్లి వద్ద బోల్తా..

### ఆ తర్వాత డబ్బుతో పరార్

**శంకర్‌పల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** పక్కా పథకం ప్రకారం కారులో వెంబడించి డ్రైవర్ కళ్లల్లో కారంచల్లి, బండరాయితో కొట్టి డబ్బులతో పారి పోయిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. హైదరా బాద్‌కు చెందిన వ్యాపారి రాకేష్ అగర్వాల్‌కు చెందిన రూ. 40 లక్షలు శుక్రవారం మధ్యాహ్నం దుండగులు దోపిడీకి గురయ్యాయని శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వ్యాపార లావాదేవీ ల కోసం వికారాబాద్ వెళ్లిన సాయిబాబా, మణి అనే ఉద్యోగులు మధ్యా హ్నం 12:30 నుండి 1:00 గంట మధ్య డబ్బులు తీసుకుని కారులో తిరుగు ప్రయాణమయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో ముందుగా ప్లాన్ చేసిన దుండగులు షిఫ్ట్ డిజైర్ కారులో వెం బడించి బాధితుల వాహా నాన్ని అడ్డగించారు.

మాస్కులు ధరించిన ముగ్గురు దుండగులు డ్రైవర్ కళ్లలో కారం చల్లి, వెనుక సీటులో కూర్చున్న సాయిబాబాపై రాయితో దాడి చేశారు. డ్రైవర్‌ను కూడా గాయపరచి, 40 లక్షల రూపాయలున్న బ్యాగ్‌ను దోచుకున్నారు. తరు వాత పారిపోతున్న క్రమంలో కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల వాహనం అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొని బోల్తా పడింది. వెంటనే నిందితులు వాహనాన్ని అక్కడే వదిలి డబ్బులతో పరారయ్యారు. శబ్దం విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమా చారం ఇచ్చారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీసులు, నార్సింగ్ ఎసిపి రమణగౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. వాహనంలో నిందితు లకు చెందిన కొన్ని వస్తువులు, కొంత నగదు లభించగా వాటిని సీజ్ చేశారు. సిసిఎస్, ఎస్ఒటి బృందాలతో కలిసి నిందితుల కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని శంకర్‌పల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నిందితులు వికారాబాద్ నుంచే బాధితులను వెంబడించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు.

# నమ్మినవాడే నరికి చంపాడు

### ఆర్థిక లావాదేవీల కారణంగా రియల్టర్ హత్య

### కుషాయిగూడలో దారుణం

**హైదరాబాద్ (కుషాయిగూడ), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఆర్థిక లావాదేవీలు, పాతకక్షల కార ణంగా నమ్మిన స్నేహితులే ఓ రియల్టర్‌ను దారు ణంగా హత్య చేసిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మౌలాలి హెచ్‌బికాలనీ మంగాపురంలో నివాసముండే ప్రభుత్వ ఉద్యోగి లింగారెడ్డి కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి(40) కొంతకాలంగా ఫైనాన్స్ వ్యాపారంతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ధనరాజ్ అనే వ్యక్తి శ్రీకాం త్‌రెడ్డికి కుడిభుజంలా మెలుగుతూ అతడితో ఉంటు న్నాడు. శ్రీకాంత్‌రెడ్డి ఆర్థికంగా బాగా ఎదిగాడు. శ్రీకాం త్‌రెడ్డి స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నాడని, అండగా ఉంటున్న తనకు ఏ ఆర్థిక సహకారం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని ధన్‌రాజ్ భావించి శ్రీకాంత్‌రెడ్డిని అంతమొందించాలని అనుకున్నట్లు సమాచారం. రోజు మాదిరిగానే శ్రీకాంత్‌రెడ్డి ధనరాజ్‌తోపాటు అతడి అనుచరులను సైతం మంగాపురంలోని తన కార్యాలయానికి శుక్రవారం సాయంత్రం పిలిచి మద్యం పార్టీ ఇచ్చాడు. వారికి మద్యం తాగించడంతో పాటు శ్రీకాంత్‌రెడ్డి కూడా మద్యం సేవించాడు. సమయం కోసం వేచి చూసిన ధనరాజ్ మద్యం సేవించాక బయటకు వచ్చి శ్రీకాంత్ రెడ్డిని బయటకు రప్పించి తన అనుచరులతో కలిసి శ్రీకాంత్ రెడ్డిపై కత్తితో దాడిచేసి, గొంతు కోసి దారుణంగా హత్యచేశారు. ఆ సమయంలో పలువురు బాటసారులు అటువైపు వెళుతూ ఆపడానికి ప్రయత్నం చేసిన ధనరాజ్ బృందం ఎవరిని పట్టించు కోకుండా మద్యం మత్తులో అతి దారు ణంగా కత్తితో పొడిచి శ్రీకాంత్‌రెడ్డిని హతమార్చారు. బాటసారులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారి నుంచి తప్పించుకొని పారి పోతుండగా మోలాలి జడ్‌టిఎస్ వద్ద ధన్‌రాజ్‌ను పట్టు కుని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న కుషాయిగూడ ఏసిపి యాస వెంకట్ రెడ్డి ,ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి ధన్‌రాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, హత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టడంతో పాటు హత్యకు సహకరించిన మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది.



శ్రీకాంత్‌రెడ్డి(ఫైల్)


ఫారం - VI

(చట్టం - 30/2013లోని సెక్షన్ 11(1)మరియు రూల్-19 లోని సబ్ రూల్ -(1) ప్రకారం

తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ(భూసేకరణ) శాఖ

లేదా

జిల్లా కలెక్టర్(భూసేకరణ) మహబూబాబాద్

ముసాయిదా ప్రకటన

మహబూబాబాద్ జిల్లా రాజ పత్రము నెం. 06/మహబూబాబాద్/2025 తేది: 25.08.2025

ఆర్.సి.నం. జి1/601/0002/2025, తేది: 23.08.2025

మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం గ్రామములో రాజోలు గ్రామములో విస్తీర్ణం ఎ. 9.35 1/2, గుంటల భూమి ప్రజా ప్రయోజనాల నిమిత్తం అనగా రైల్వే మూడవ లైను కోసం అదనపు భూ సేకరణ కొరకు అవసరమైనదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ భావిస్తున్నది.

కావున పైన తెలిపిన నిర్మాణము నిమిత్తం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామములో విస్తీర్ణం ఎ.9.35 1/2. గుంటల భూమి మొత్తం ఎక్కువ తక్కువ గాకుండా, ఖచ్చితమైన కొలతలు భూమిని భూసేకరణ చేయుటకు ప్రకటించమైనది.

షెడ్యూల్

గ్రామం: రాజోలు మండలం: కురవి జిల్లా: మహబూబాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | యస్.డి. నెంబర్ | భూ సేకరణ క్రింద విస్తీర్ణం | భూమి విధం | తరి/ఖుష్కి | భూమికి సంబంధించిన వివరములు | [illegible] | [illegible] | హద్దులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 133/1 | /2 | 4.28 | ప్రభుత్వ భూమి | తరి | భాదవత్ సుందర్ తండ్రి వాల్యా | 0.20 | లేవు | తూ: సర్వే నం. 133/1<br>ప: సర్వే నం. 133/1<br>ఉ: సర్వే నం. 133/1<br>ద: సర్వే నం. 133/1 |
| | | | | ప్రభుత్వ భూమి | తరి | ప్రభుత్వ భూమి | 4.08 | లేవు | |
| | | /3 | 1.28 | ప్రభుత్వ భూమి | తరి | గంగుల మల్లేశం తండ్రి వెంకయ్య | 0.02 | లేవు | తూ: సర్వే నం. 133/1<br>ప: సర్వే నం. 133/1<br>ఉ: సర్వే నం. 133/1<br>ద: సర్వే నం. 133/1 |
| | | | | ప్రభుత్వ భూమి | తరి | అజ్మీర చంద్రు తండ్రి: కస్నా | 1.06 | | |
| | | | | ప్రభుత్వ భూమి | తరి | ప్రభుత్వ భూమి | 0.20 | | |
| 2 | 133 | 63/2 | 0.01 | అసైన్డ్ ల్యాండ్ | తరి | బానోత్ దేవా తండ్రి లింగయ్య | 0.01 | లేవు | తూ: సర్వే నం. 168<br>ప: సర్వే నం. 168<br>ఉ: సర్వే నం. 133/64<br>ద: సర్వే నం. 168 |
| 3 | 133 | 64/2 | 1.04 | అసైన్డ్ ల్యాండ్ | తరి | గోలపల్లి కృష్ణ తండ్రి రాములు | 1.04 | లేవు | తూ: సర్వే నం. 168<br>ప: సర్వే నం. 168<br>ఉ: సర్వే నం. 133/64<br>ద: సర్వే నం. 168 |
| | | | | అసైన్డ్ ల్యాండ్ | తరి | గోలపల్లి వెంకన్న తండ్రి రాములు | | | |
| 4 | 171 | /2 | 0.00 1/2 | పట్టా | తరి | గౌని పుల్లయ్య తండ్రి చౌదయ్య | 0.00 1/2 | లేవు | తూ: సర్వే నం. 169<br>ప: సర్వే నం. 171<br>ఉ: సర్వే నం. 133/64<br>ద: సర్వే నం. 171 |
| 5 | 167 | /2 | 0.07 | పట్టా | తరి | మాచెర్ల యాదగిరి తండ్రి: వెంకయ్య | 0.06 1/2 | లేవు | తూ: సర్వే నం. 166<br>ప: సర్వే నం. 167<br>ఉ: సర్వే నం. 133/1<br>ద: సర్వే నం. 167 |
| | | | | పట్టా | | సురం శిరీష్ రెడ్డి తండ్రి: వెన్నా కృష్ణ రెడ్డి | 0.00 1/2 | | |
| 6 | 161 | /2 | 0.11 | పట్టా | తరి | ఎర్రగడ్డ సౌజన్య భర్త: సరేష్ | 0.11 | లేవు | తూ: సర్వే నం. 163<br>ప: సర్వే నం. 167<br>ఉ: సర్వే నం. 133/1<br>ద: సర్వే నం. 166 |
| 7 | 163 | /2 | 0.18 | పట్టా | తరి | కొమురాజుల ఉపేంద్ర తండ్రి రాజు | 0.07 | లేవు | తూ: సర్వే నం. 162<br>ప: సర్వే నం. 163<br>ఉ: సర్వే నం. 133/1<br>ద: సర్వే నం. 163 |
| | | | | పట్టా | తరి | కుర్రి రమేష్ తండ్రి వీరస్వామి | 0.11 | | |
| 8 | 161 | /2 | 0.33 | పట్టా | తరి | మూడు జగదీష్ తండ్రి హోలీ | 0.07 | లేవు | తూ: సర్వే నం. 161<br>ప: సర్వే నం. 161<br>ఉ: సర్వే నం. 161<br>ద: సర్వే నం. 161 |
| | | | | పట్టా | తరి | మూడు సరేష్ తండ్రి హోలీ | 0.11 | | |
| | | | | పట్టా | తరి | దానికల రాహుల్ తండ్రి మల్లేషం | 0.11 | | |
| 9 | 162 | /2 | 0.01 | పట్టా | తరి | దనికల రాహుల్ తండ్రి మల్లేషం | 0.01 | లేవు | తూ: సర్వే నం. 160<br>ప: సర్వే నం. 161<br>ఉ: సర్వే నం. 161<br>ద: సర్వే నం. 162 |
| 10 | 160 | /2 | 0.24 | పట్టా | తరి | [illegible] | 0.10 | లేవు | తూ: సర్వే నం. 160<br>ప: సర్వే నం. 161<br>ఉ: సర్వే నం. 161<br>ద: సర్వే నం. 162 |
| | | | | | తరి | సమ్మెట చైతన్య | 0.07 | | |
| | | | | | | [illegible] | 0.07 | | |

పూర్తి విస్తీర్ణం: ఎ 9.35 1/2 గుంటలు

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకూగాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

ఈ భూమికి సంబంధించిన ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, మహబూబాబాద్ గారి కార్యాలయములో కార్యాలయ పని వేళలలో ఎప్పుడైన తనిఖీ చేసుకోవచ్చును. పైన చెప్పిన చట్టములోని సెక్షన్-12లో పేర్కొనిన / పొందుపరచినట్లుగా భూమిని సర్వే చేయుటకు ఏ భూమిని ఏంత మేరకు తీసుకోవచ్చు భూమిలో నిర్మాణము చేయు విషయములో సర్వే నిర్వహించుటకు కావలసిన అన్ని చర్యలను చేయుటకు తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్-కమ్-తగిన ప్రభుత్వం జిల్లా కలెక్టరు, మహబూబాబాద్ గారిని/ భూ సేకరణ అధికారి/ రాజస్వ మండలాధికారి, మహబూబాబాద్ గారు మరియు వారి సిబ్బందిని అనుమతించినారు.

సెక్షన్ 11(4) క్రింద ప్రకటన ప్రచురించిన తేది నుండి జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ గారి అనుమతి లేకుండా అట్టి భూమికి సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

చట్టంలోని సెక్షన్ 15లో పొందు పరచినట్లుగా ఇట్టి భూసేకరణ విషయములో ఏవైనా అభ్యంతరములున్న విషయములో ఉత్సుకత వున్నవారు ఈ ప్రకటన ప్రచురించిన నాటి నుండి (60) (అరవై దినములు) లోపల జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ /భూసేకరణ అధికారి/ రాజస్వ మండలాధికారి, మహబూబాబాద్ గారి ముందు వ్యక్తిగతముగా నివేదించుకొనవచ్చును.

సం/- భూ సేకరణ అధికారి, మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి మహబూబాబాద్

సం/- అదనపు కలెక్టరు మహబూబాబాద్

సం/- జిల్లా కలెక్టరు, మహబూబాబాద్

DIPR No. 601/LA/PP/ADVT/Agency/2025-26

